ప్రకాశం జిల్లా తేది:10.04.2024

సాధారణ ఎన్నికల నేపథ్యంలో మార్కాపురంలోని స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐ.పి.యస్ గారు

సాధారణ ఎన్నికల నేపథ్యంలో మార్కాపురం ఎస్వీకేపీ కళాశాలలోని EVM స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత ఏర్పాటులను జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ మరియు మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా గార్లు పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతాలను, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలియచేసారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద సిబ్బంది 24X7 అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారులు స్ట్రాంగ్ రూంలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట భద్రత మరియు బందోబస్త్ ఏర్పాటు చేశామని, ఎన్నికలు పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల నిబంధలు ప్రతి ఒక్కరు పాటించాలని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరు గొడవలకు పోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాలని కోరారు.

ఎస్పీ గారి వెంట మార్కాపురం డిఎస్పీ బాలసుందరం, మార్కాపురం CI వెంకటేశ్వర్లు, ఎస్సైలు మరియు ఇతర శాఖల అధికారులు ఉన్నారు.





